# విశాఖలో ఎసిటి ఇంటర్నెట్ సేవల విస్తరణ

**ప్రజాశక్తి - విశాఖపట్నం ప్రతినిధి**

ఇంటర్నెట్ సేవలను అందించే అగ్రగామి సంస్థల్లో ఒకటిగా ఎసిటి ఎదిగిందని ఆ సంస్థ సిఇఓ బాలా మల్లాడి తెలిపారు. కేవలం 30 వేల మంది చందాదారులతో ప్రారంభించి నేడు 6.50 లక్షలకు చేరుకుందని పేర్కొన్నారు. అత్యాధునికమైన ఫైబర్ ఆప్టిక్ సాంకేతిక పరిజ్ఞానం, అత్యుత్తమ వేగం, బ్రాడ్ బ్యాండ్ వినియోగంలో అత్యధికమైన డౌన్‌లోడ్ సౌకర్యాలు తేలికగా ఉండటం వల్లే సంస్థ ఎదుగుదలకు కారణంగా పేర్కొన్నారు. మంగళవారం నోవాటెల్ హోటల్‌లో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమైన విశాఖలో ఎసిటిని విస్తరించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఎపిలో నెల్లూరు, ఏలూరు, విశాఖలో బాధ్యతగా ఎంఎస్‌ఓగా ఎసిటి సంస్థ పనిచేస్తుందన్నారు. ఎసిటి ఫైబర్‌నెట్‌ను ప్రారంభించడం ద్వారా అత్యాధునికమైన ఎఫ్‌టిటిహెచ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వైజాగ్‌కు తీసుకుని వస్తున్నామన్నారు. తద్వారా అపరిమితమైన వేగం, అత్యంత సమర్థవంతమైన బ్రాడ్ బ్యాండ్ పథకాలను అందుబాటులోకి తీసుకురాగలమన్నారు. విశాఖలో 40 ఎంబిపిఎస్ పథకాన్ని ఎసిటి అందుబాటులోకి తెచ్చిందన్నారు. దీంతో అత్యంత వేగవంతమైన ఇంటర్‌నెట్ సౌకర్యం విశాఖ ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. నెలకు 549 రూపాయలకే 5 ఎంబిపిఎస్ వేగంతో మొదలై ఎస్‌ఓహెచ్‌ఓ విభాగానికి 80 ఎంబిపిఎస్ వేగం వరకూ అత్యంత ఉపయోగకరమైన పథకాలను ఎసిటి కలిగి ఉందన్నారు. బిటిఎల్ మీడియా నుంచి ప్రింట్, ఔట్‌డోర్, డిజిటల్ మీడియాని కవర్ చేస్తూ హై డెసిబుల్ ఎటిఎల్ ప్రచారం ద్వారా వైజాగ్ నగరం అంతా త్వరలో తమ సంస్థ ఉనికి చాటుతుందని తెలిపారు.